

ఉప్పల్, చిలుకానగర్ డివిజన్‌లలో ప్రచారంలో భాగంగా మహిళకు అభివాదం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


రామంతాపూర్‌లో బీఆర్ఎస్‌లోచేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

# ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిక
- ముమ్మరంగా సాగుతున్న ప్రచారం..

రామంతాపూర్, నవంబర్ 18 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఇందులో భాగంగా శనివారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అన్నారు. అలాగే..రామంతాపూర్‌లోని రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ నేత షర్ఫుద్దీన్ తోపాటు పెద్ద ఎత్తున మహిళలు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అభ్యర్థి బండారి ..వారికి గులాబీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఉప్పల్ నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతానన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు అరటికాయల భాస్కర్, సర్వబాబు యాదవ్, పాలకూర శ్రీకాంత్ గౌడ్, ఎండి ముస్తాక్, సంబేటి నరేశ్, జహంగీర్, చిన్నారావు, రాజు, రత్నాకర్, జుబిసాయి, తదితరులు పాల్గొన్నారు.

**చిలుకానగర్, నాచారం, ఉప్పల్ ప్రాంతాల్లో..**

ఉప్పల్, నవంబర్ 18 : బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా శనివారం చిలుకానగర్, నాచారం, ఉప్పల్ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచిపెట్టారు. నాచారంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బూత్‌కమిటీ సమావేశం, క్లస్టర్ ఇన్‌చార్జిల సమావేశం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండారిని గెలిపించాలన్నారు.

***చర్లపల్లి డివిజన్‌లో..***

చర్లపల్లి, నవంబర్ 18 : చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో స్థానికులు, కాలనీ వాసులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ప్రకటిస్తున్నారని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణానగర్‌కాలనీ, భగవాన్ కాలనీ, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, చల్లా వెంకటేశ్, సారా అనిల్, కొమ్ము సురేశ్, సానెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌రాజుగౌడ్, మురళి, పాండు, సోమయ్య, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలిత, పాల్గొన్నారు.

***మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్‌లో ..***

మల్లాపూర్/కాప్రా, నవంబర్ 18 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ న్యూనర్సింహానగర్ కాలనీలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మధుముదిరాజ్, రంగుప్రసాద్ గౌడ్, శ్రీనివాస్, వాసు, రమేశ్, రాథోడ్, అంజి, మంజుల పాల్గొన్నారు.

***మల్లాపూర్ డివిజన్‌లో..***

మల్లాపూర్, నవంబర్ 18 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మల్లాపూర్ డివిజన్ బూత్ ఇన్‌చార్జి తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఓల్డ్ మల్లాపూర్‌లో నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తోపు అశోక్‌గౌడ్, పచ్చిమట్ల నర్సింగ్‌గౌడ్, గగుడిసె సాయి, సాయి, శ్రీకాంత్ గౌడ్, మధు యాదవ్, టిల్లుగౌడ్, వినోద్‌యాదవ్, రాజేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

***కాప్రా డివిజన్‌లో..***

కాప్రా, నవంబర్ 18 : కాప్రాడివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం జోరుగా ప్రచారం సాగింది. సాయిబాబానగర్, సాయిరాంనగర్, ఎల్లారెడ్డిగూడ, వంపుగూడ, కందిగూడ, వలువర్‌నగర్, నేతాజీనగర్ తదితర కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.


చిలుకానగర్‌లో అభ్యర్థి బండారి, కార్పొరేటర్ బన్నాల గీతలను గజమాలతో సత్కరిస్తున్న కాలనీవాసులు


నాచారం క్లస్టర్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్


చర్లపల్లి డివిజన్, రెడ్డి కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు


న్యూనర్సింహనగర్‌కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కోసం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, చిత్రంలో సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి



### చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ హామీలను

# ప్రజలు నమ్మరు

### ఉప్పల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి



సైనిక్‌పురి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

కాప్రా, నవంబర్ 18 : కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలేని హామీలను ప్రజలు ఎన్నటికీ నమ్మరని, వారు ఏనాడో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం సైనిక్‌పురిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ రాష్ట్రప్రజలకు శుక్రవారం విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రజలు మభ్యపెట్టి ఓట్లను కొల్లగొట్టడానికే అని అన్నారు. మొదట తెచ్చిన ఆరు గ్యారంటీల మానిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదని, అభయ హస్తం పేరుతో తెచ్చిన 35 పేజీలతో కూడిన కొనసాగింపు మానిఫెస్టోలో కనీసం మూడు పేజీలు కూడా కాంగ్రెస్ నాయకులు చదివి ఉండరని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌ది అభయ హస్తం కాదని, రాక్షస హస్తమని ఆయన అన్నారు. వారి మానిఫెస్టోలో ప్రతి అంశం కూడా బీఆర్ఎస్‌ను కాపీ కొట్టినవేనని, వాటిలో ఎక్కువ భాగం బీఆర్ఎస్ అమలుపర్చినవేనని పేర్కొంటూ ఒక్కో అంశంపైనా శ్రీధర్‌రెడ్డి తనదైన శైలిలో వివరణ ఇస్తూ తిప్పికొట్టారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని, సీఎం కేసీఆర్ హాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు.

***ఏ ఒక్క కార్యకర్తా వెళ్లలేదు..***

కొంతమంది తమ వ్యక్తిగత కారణాలతో బీఆర్ఎస్ పార్టీని వీడారని, వారి వెంట ఏ ఒక్క కార్యకర్త కూడా వెళ్లలేదని రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. కాప్రాడివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు పార్టీని వీడటంపై ఆయన స్పందిస్తూ .. ఆయన పార్టీ వీడితే ఎలాంటి నష్టం లేదని కొట్టిపారేశారు. సమావేశంలో మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ , మల్లాపూర్ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, పావనీ మణిపాల్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌ది ప్రజా సంక్షేమ పాలన

చర్లపల్లి, నవంబర్ 18 : దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్, జమ్మిగడ్డ ముత్యాలమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన 'మన బస్తీ, మన బీఎల్ఆర్ ' కార్యక్రమంలో భా గంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ..బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కాసం మ హిపాల్‌రెడ్డి, కుమారస్వామి, మురళీపంతులు, రహీం పాల్గొన్నారు.

**ప్రకటన**

సాధారణ ప్రజలకు మరియు సంబంధితులు అందరికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ మహమ్మద్ రిజ్వాన్ తండ్రి లేటు మహమ్మద్ హనీఫ్ సాబ్ వారు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ టౌన్ & మండలం, రామంతాపూర్ వద్ద గల గ్రౌండ్ ప్లస్ మొదటి అంతస్తు కలిగి నం. 3-1-13/1 కలిగిన మొత్తం నివాస ఇంటిని (1) అనిత గుమ్టె భర్త చంద్రకాంత్ గుమ్టె, 2) కృష్ణ గుమ్టె తండ్రి చంద్రకాంత్ గుమ్టె నుండి అనిత గుమ్టె యొక్క భర్త మరియు కుమార్తెల యొక్క అంగీకారం మరియు సమాచారంతో విలువైన పాక్షిక అమ్మక ప్రతిఫలం చెల్లించుట ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సదరు ఇద్దరు వ్యక్తులు SRO కార్యాలయం, ఉప్పల్‌లో నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 4983/2020 తేది: 19.05.2020 ద్వారా ఈ ఇంటిపై టైటిల్, యాజమాన్యత మరియు స్వాధీనతను ఉమ్మడిగా పొందారు. ఈ నివాస ఇల్లు సదరు అనిత గుమ్టె & కృష్ణ గుమ్టె స్వంతంగా సంపాదించినది. ఈ నివాస ఇంటిపై ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు లేదా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు ఏదైనా ప్రతికూల క్లెయిమ్, హక్కు లేదా ప్రయోజనం ఉంటే మద్దతు డాక్యుమెంట్లతో నేటి నుండి 7(ఏడు) రోజులలోగా దిగువ తెలిపిన చిరునామాకు తెలియజేయవలెను. తరువాత తెలిపే అన్ని అభ్యంతరాలు నా క్లయింట్లను బాధ్యులను చేయవు మరియు రద్దు చేయబడతాయి. నా క్లయింట్ అతని పేరున సదరు నివాస ఇంటిని రిజిస్టర్ చేయించుకుంటారు.

సం/- M/s A. సంజీవ రెడ్డి, బండారి ప్రశాంత్, రమేష్ నీలకంఠం, అడ్వకేట్స్
ఇం.నం. 2-2-185/3/C/1, రెడ్ బిల్డింగ్ దగ్గర, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-13,
సెల్: 7569545040, 9502450101



# విద్యార్థులకు అభినందన..

మేడిపల్లి శ్రీచైతన్య పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నాసాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఏజీఎం సతీష్, ప్రిన్సిపాల్ దయాకర్ అభినందించారు. ఈ సందర్భంగా వారికి నాసా కిట్లను అందజేశారు. విద్యతోపాటు ఇలాంటి విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రంగరాజు, ఆర్ఐ మల్లికార్జుననాయుడు, జోనల్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, డీన్ మధుకర్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి వెంకన్న, నాసా ఇన్‌చార్జి అనిత, చరిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.